క్లుప్తంగా

పింఛన్ అందజేత



వెంకటరత్నంకు పింఛన్ అందిస్తున్న శ్రావణి

కారంచేడు: స్వర్ణ గ్రామానికి చెందిన బండారు వెంకటరత్నం గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం వలంటీర్ శ్రావణి అక్కడకు వెళ్లి పింఛన్ అందించింది. వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేరాల నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత

జె.పంగులూరు: సమాజంలో జరిగే నేరాలు నియంత్రించేందుకు ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని రేణింగవరం ఎస్సై తిరుపతిరావు అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పంగులూరులో శనివారం విలేజ్ విజిటింగ్ చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా కూడా నేరాలు నియంత్రించవచ్చన్నారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

చినగంజాం: మండలంలోని రాజుబంగారుపాలెంలో పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా ఆదివారం రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ మినీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించనున్నట్లు రాజుబంగారుపాలెం ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు తెలిపారు. బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9951522272, 9642669227, 7569844482 నంబర్లను సంప్రదించాలని కోరారు.

వేసవి శిక్షణ శిబిరాలతో నైపుణ్యం

చినగంజాం: వేసవిలో విద్యార్థులలో సృజనాత్మకతకు పదును పెట్టేందుకు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరం విజయవంతం అయింది. గత 20 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా శనివారం నృత్య ప్రదర్శన, యోగా శిక్షణ నిర్వహించారు. గ్రంథపాలకుడు అళహరి మోహన లక్ష్మీ నరసింహాచార్యులు, వై. రామాంజనేయులు, శ్రీబాబు పాల్గొన్నారు.

సంతమాగులూరు (అద్దంకి రూరల్): సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో శనివారం వేసవి జ్ఞాన శిబిరం నిర్వహించారు. 31 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కథలు, మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను చదివించారు. క్యారమ్స్, చెస్ ఆటలు ఆడారు. గ్రంథపాలకుడు బాదం విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కారంచేడు ఎంపీడీఓగా విజయలక్ష్మి

కారంచేడు: స్థానిక ఎంపీడీఓగా డి. విజయలక్ష్మిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆదేశాల మేరకు జెడ్పీ సీఈఓ బి. జాలి రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. శనివారం ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్డీ రమేష్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

బల్లికురవ: పక్కా గృహాలన్నీ పూర్తి చేసుకుంటే ఆయా కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఎంపీడీవో సీ హెచ్ కృష్ణ తెలిపారు. శనివారం మాట్లాడుతూ ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.8 లక్షల నగదుతోపాటు డీఆర్‌డీఏ ద్వారా పొదుపు గ్రూపు మహిళలకు రూ.35 వేలు చెల్లిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు ఏఈ దుర్గా రమేష్, ఏపీయం బి. సురేంద్రబాబు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి

చినగంజాం: వాహనదారులు రోడ్డు భద్రత పాటించాలని చినగంజాం ఎస్ఐ కొమరిశెట్టి సురేష్ అన్నారు. శనివారం నో యాక్సిడెంట్‌డే పురస్కరించుకొని కడవకుదురు వద్ద జాతీయ రహదారిపై అవగాహన నిర్వహించారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, అధిక వేగం ప్రమాదకరం అని వివరించారు. రూ. 3400 జరిమానా వసూలు చేశారు.

వైఎస్సార్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో క్షేమంగా ఇంటికి..



బిడ్డను తీసుకుని సంతోషంగా ఇంటికి వెళ్తున్న ఎరిపిల్లి రాధ

ఈఫొటోలో కనపడుతున్న బాలింత పేరు ఎరిపిల్లి రాధ. మండలంలోని వాడరేవు గ్రామం. ఈమె రెండో కాన్పు కోసం చీరాల ప్రభుత్వాసుపత్రిలోని గైనిక్ వార్డులో చేరి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈమె ఆసుపత్రిలో చేరిన నాటినుంచి ఆస్పత్రిలోని మంచి సుశిక్షితులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందుకుంది. నాణ్యమైన మందులు, ఉచితంగా అందించే పౌష్టికాహారం తీసుకుని బిడ్డకు జన్మనిచ్చింది. అంతేకాకుండా ప్రైవేటు వైద్యశాలల్లో రూ. 40 వేల నుంచి రూ. 50 వేల వరకు చెల్లించే ఖర్చును కూడా తగ్గించుకుంది. ఆమె ఏరోజున డిశ్చార్జ్ అయ్యే రోజున ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం వైఎస్సార్ ఆరోగ్య పథకం ద్వారా రూ. 5 వేలు తన బ్యాంకు ఖాతాలో వేయించుకుని వైఎస్సార్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో ఇంటికి వెళ్లిపోయింది.



ఎక్స్‌ప్రెస్‌లో బిడ్డను తీసుకుని ఇంటికి వెళత్తున్న రాధ

గైనిక్ వార్డులో అత్యాధునిక సేవలు..



చికిత్స పొందుతున్న యేపూరి అనూష

ఈమెపేరు ఏపూరి అనూష ఈమెది చీరాలలోని ఐక్యనగర్ ప్రాంతం. రెండో కాన్పు కోసం ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయించింది. రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన మందులు, పౌష్టికాహారంతో పాటు మంచి గైనిక్ వైద్యుల పర్యవేక్షణలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ప్రైవేటు ఆస్పత్రులలో కాన్పుకోసం చేరి వేలకు వేలు ఖర్చు చేయించకుండా ప్రభుత్వాసుపత్రిలో చేరి ఖర్చు తగ్గించుకోవడమే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న నగదు ప్రోత్సాహాన్ని కూడా అందుకుంది. అంతేకాకుండా ఏ గుంటూరో.. ఒంగోలుకో వెళ్లకుండా స్థానికంగానే వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని సంతోషం వ్యక్తం చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, సీఎం జగనన్న చేస్తున్న సేవలు చాలా గొప్పగా ఉన్నాయిని చెప్పింది.

ప్రజారోగ్యమే శ్రీరామరక్ష

- కార్పొరేట్‌కు మించి సేవలు అందిస్తున్న ప్రభుత్వ దవాఖానాలు
- ప్రజారోగ్యమే పరమావధిగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- బాధ్యతగా పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది

చీరాల రూరల్: ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఇప్పుడు ప్రజలు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించడం తగ్గించారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలు వైద్య సేవలు అందిస్తున్నాయి. దీంతో వాటిని ఆశ్రయించడం పూర్తిగా తగ్గించారు. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో క్షతగాత్రుల వెంటనే వద్దకు చేరుకుని కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారు. అంతేకాదు వేలకు వేలు డబ్బులు వెచ్చించి ప్రైవేటు ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకోలేని గర్భిణులు కూడా ప్రభుత్వాసుపత్రులను ఆశ్రయించి మంచి నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో సాధారణ కాన్పులు చేయించుకుంటూ పండంటి బిడ్డలకు జన్మనిస్తున్నారు. తల్లులు ఇంటికి వెళ్లే సమయంలో వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా రూ.5 వేలు ప్రోత్సాహకం అందుకుంటూ వైఎస్సార్ తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో కుటుంబంతో సహా ఎంచక్కా రూపాయి ఖర్చులేకుండా సురక్షితంగా ఇంటికి వెళ్లిపోతున్నారు. దీనంతటికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారోగ్యంపై ఎంతో నిబద్ధతతో తీసుకుంటున్న శ్రద్ధ మాత్రమేనని, ప్రజారోగ్యంపై ఏ మాత్రం లెక్కచేయకుండా కోటానుకోట్లు ఖర్చుచేస్తున్న ముఖ్యమంత్రిని ఇక చరిత్రలో చూడబోమని ప్రజలు చెప్తున్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌తో తీరిన కష్టాలు..



రూ. 80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లీనిక్

చీరాలలో చీరాల, పరిసర గ్రామాల నిరుపేద ప్రజలకు 100 పడకల ప్రభుత్వాసుపత్రి వైద్య సేవలందిస్తోంది. ఈ ఆస్పత్రి ద్వారా ప్రతిరోజు సరాసరి 300 నుంచి 400 వరకు రోగులు వస్తుంటారు. ఈ ఆస్పత్రిలో రోగులకు అన్నిరకాల వైద్య సేవలు నిత్యం అందుబాటులో ఉంటాయి. అయితే పట్టణంలో రైలు పట్టాల ఆవల రెండు అర్బన్ హెల్త్ సెంటర్‌లు కూడా ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా కాయకష్టం చేసుకుని బతికే శ్రమజీవులు. ఈ రెండు ప్రాంతాలలో కాకుండా ఎస్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ వెనుక కోటి రూపాయలు వెచ్చించి మరో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అనుమతినిచ్చారు. హెల్త్ సెంటర్ పనులన్నీ దాదాపు పూర్తయ్యాయి. ఈ హెల్త్ సెంటర్ పూర్తయితే పాపరాజుతోట, సాయిబాబా గుడి ప్రాంతం, స్వర్ణరోడ్డులోని ఆయా ప్రాంతాల ప్రజలు వైద్య సేవలు అందుకుంటారు. మొత్తం మీద ప్రభుత్వం ప్రజారోగ్యంపై ఎటువంటి శ్రద్ధ తీసుకుంటున్నాడో మనకు ఇట్టే అర్థమైపోతుంది. స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కూడా చీరాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అహర్నిషలు కృషి చేస్తున్నాడు.

డయాలసిస్ ఏర్పాటుతో కిడ్నీ రోగులకు తప్పిన బాధ..



డయాలసిస్ యూనిట్‌లో చికిత్స పొందుతున్న సూర్యకుమారి

బెడ్ మీద పడుకొని ఉన్న ఈమె పేరు పి. సూర్యకుమారి. వయస్సు 47 ఏళ్లు. ఈమె స్వగ్రామం వేటపాలెం. కిడ్నీలు పాడవడంతో చీరాల ప్రభుత్వాసుపత్రిలోని డయాలసిస్ యూనిట్‌లో చేరి ఉచితంగా వైద్య సేవలు అందుకుంటోంది. ఈమెకు వారంలో మూడు రోజులు వైద్యుల పర్యవేక్షణలో డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. ఒకసారి డయాలసిస్ చేయాలంటే ప్రైవేటు ఆస్పత్రుల్లో నాలుగు వేల నుంచి ఐదువేల వరకు వసూలు చేస్తారు. ఈమెకు వారానికి మూడుసార్లు చొప్పున నెలకు 12 సార్లు డయాలసిస్ చేయాలంటే ప్రైవేటు ఆస్పత్రులు రూ. 60 వేలు వసూలు చేస్తారు. ఇటువంటి డయాలసిస్ సేవలు ఈమెకు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నారంటే సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి చలవేనని ఆమె ఘంటా పథంగా చెప్పింది. తగంలో చంద్రబాబు హయంలో డయాలసిస్ చేయించుకున్న బాధితులకు నెలకు రూ. 2,500 అందించేవారు. ప్రస్తుతం సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ. 10 వేలు అందిస్తూ డయాలసిస్ రోగుల పాటిట జగనన్న దేవుడిలా మారాడాని ఉద్విగ్నంగా చెప్పింది.

రైలు ప్రయాణికుల సమాచారం తెలుసుకున్న వెంకటేష్

చీరాల: ఒడిశాలో జరిగిన యశ్వంతపూర్-హౌరా రైలు ప్రమాదంలో చిక్కుకున్న బాధితులను వైఎస్సార్ సీప ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఫోన్‌లో పరామర్శించారు. చీరాలకు చెందిన వస్త్ర వ్యాపారులుషేక్ అజారుద్దీన్, షేక్ ఆలీ, షేక్ బాషా, షేక్ ఆహాబి, నారాయణ, ఎం.రాజేష్ గురువారం రాత్రి యశ్వంతపూర్-హౌరా ఎక్స్‌ప్రెస్‌లో హౌరాకు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న రైలు శుక్రవారం రాత్రి ప్రమాదానికి గురైంది. అయితే వీరంతా క్షేమంగా బయటపడ్డారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల: పట్టణంలో గురువారం వీచిన ఈదురుగాలులకు పట్టణంలో విద్యుత్ స్తంభాలు పెద్ద సంఖ్యలో విరిపోయాయి. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. శనివారం సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద విరిగిపోయిన విద్యుత్ స్తంభాలను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. కొత్తవి ఏర్పాటు చేసి వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డీఈ ఏసయ్య, విద్యుత్ శాఖ ఏఈలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చీరాల: సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన చెక్కును శనివారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి లబ్ధిదారునికి అందించారు. నాగిరెడ్డి సిరికి మంజూరైన చెక్కును ఎమ్మెల్యే అందించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం



వృద్ధురాలితో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం మండలంలోని కొమ్మాలపాడులో ఐదో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి అందుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. జగనన్న పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యులు, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిరండి

బల్లికురవ: ఉపాధి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అవనీతిపై సోమవారం ఉదయం బాపట్ల కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు తరలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం కూకట్లపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలతో మాట్లాడారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత



స్థానికులకు అవగాహన కల్పిస్తున్న బీట్ ఆఫీసర్ రమేష్

మార్టూరు: ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను తగ్గించుకోవడం, ఇంధన, జల సంరక్షణలను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా భావిస్తే పర్యావరణ హిత జీవన విధానం అందుబాటులో ఉంటుందని కూకట్లపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. రమేష్ అన్నారు. ఇసుకదరిశి కొండ సమీపంలోని మేకలు కుంట వద్ద ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. మోదీ తెలిపిన ఏడు సూత్రాల గురించి ప్రతిజ్ఞ చేయించారు. బాపట్ల జిల్లా అటవీ శాఖ చీరాల రేంజ్ సిబ్బంది ఏపీఓ లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ వినుకొండ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ మీరావలి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలోచనలు రేకెత్తించే నరేంద్ర కథలు

అద్దంకి రూరల్: మధురాంతకం నరేంద్ర కథలన్నీ ఆలోచింపచేస్తాయని రచయిత్రి పాలపర్తి జ్యోతిష్మతి అన్నారు. శనివారం స్థానిక కమలేశ్వరస్వామి దేవస్థానంలో 2021 గాడేపల్లి సీతారామమూర్తి స్మారక సృజన సాహిత్య పురస్కారాన్ని మధురాంతకం నరేంద్ర కు గాడేపల్లి సీతారామమూర్తి కుమారులు దివాకరదత్తు, చంద్రదత్ కుటుంబ సభ్యులు అందంచారు. సృజన అధ్యక్షుడు గాడేపల్లి దివాకరదత్తు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం కార్యదర్శి శ్రీ పొన్నూరి వెంకట శ్రీనివాసులు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, షేక్ మహమ్మద్ రఫీ, ఆర్ రాఘవరెడ్డి, డీవీయం సత్యనారాయణ, లేవీ ప్రసాద్, అంజాద్ బాషా పాల్గొన్నారు.



మధురాంతకం నరేంద్రకు పురస్కారాన్ని అందిస్తున్న దివాకదత్తు కుటుంబం, సృజన సభ్యులు

పచ్చిరొట్ట ఎరువులు సిద్ధం

మార్టూరు: ప్రభుత్వం రైతులకు 50 శాతం రాయితీతో పచ్చి రొట్ట ఎరువులు పంపిణీకి సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వి. కిరణ్‌కుమార్ తెలిపారు. జొన్నతాళి రైతు భరోసా కేంద్రంలో శనివారం అవగాహన కల్పించారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

చీరాల టౌన్: వలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే ప్రభుత్వ లక్ష్యానికి చేరువకాగలమని రామకృష్ణాపురం పంచాయతీ సెక్రటరీ ఎం .కిరణ్‌కుమార్ సూచించారు. శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

పర్చూరు (చినగంజాం): స్థానిక కపిస్థలంలో నూతనంగా ఏర్పాటు చేసిన అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ శనివారం వైభవంగా నిర్వహించారు. 95 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని శ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. విగ్రహ ప్రధాన దాత చిమట శ్రీనివాసరావు, మాధవి దంపతులు,కోటా హరిప్రసాద్,పద్మావతి దంపతులు తదితరులు పాల్గొన్నారు. పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణ మోహన్, మాజీ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, జనసేన నాయకులు ఆలా అనిల్ కుమార్ పూజలు చేశారు. సుమారు 20 వేలమందికి అన్నదానం జరిగింది. కోటా హరిప్రసాద్, రంగిశెట్టి ఆంజనేయులు, కఠారి సురేంద్ర బాబు, గడ్డిపాటి శ్రీనివాసరావు, లగడపాటి శంకర్, తులసి శివనాగేశ్వరరావు, అప్పారావు, కోటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గడ్డిపాటి శ్రీనివాసరావు రచించిన శ్రీ రామాయణం పుస్తకాన్ని దేవనాథ జీయర్ స్వామి ఆవిష్కరించి ఆంజనేయ స్వామికి సమర్పించారు.

ఇంకొల్లు (చినగంజాం): కొణికిలో శనివారం శ్రీ గంగా పార్వతి సమేత భీమేశ్వర స్వామి, హనుమత్ సీతా లక్ష్మణ రఘునాయక స్వామి ప్రతిష్ఠ జరిగింది. ఆమంచి కృష్ణమోహన్ పూజలు నిర్వహించారు. నెల్లూరు శ్రీనివాసరావు, ఈఓ మీనిశెట్టి శ్రీనివాసరావు, బండి సాంబయ్య, అంజయ్య పాల్గొన్నారు.



పర్చూరు: ప్రతిష్ఠలో పాల్గొన్న జీయర్ స్వామి, కమిటీ సభ్యులు

ముగిసిన గంగమ్మ తల్లి సంబరాలు

వేటపాలెం: స్థానిక పాకనాటి రెడ్డి వీధిలో వేంచేసియున్న గంగమ్మ తల్లి సంబరాలు ముగిశాయి. శనివారం అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. పొంగళ్ల పొంగించి మొక్కులు తీర్చుకున్నారు.

వేడుకగా కనక నాగవరపమ్మ శిడిమహోత్సవం

వేటపాలెం: మండల పరిధిలోని రామన్నపేట శివారు పంట పొలాల్లో వేంచే సియున్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి శిడి మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. పందిళ్లపల్లి, కడవకుదురు, చిన్నగంజాం, జాండ్ర పేట, వేటపాలెం, సంతరావూరు, చీరాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చారు.ఎమ్మెల్సీ పోతుల సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు బండ్ల తిరుమలాదేవి పూజలు చేశారు. వేటపాలెం ఎస్సై జి. సురేష్, ఆధ్వర్యంలో పోలీసులు శాంతి భద్రతలు పర్యవేక్షించారు.



ఇంకొల్లు : ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న ఆమంచి

ఘనంగా కామేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని వంకాయలపాడులో శ్రీ పుట్టల కామేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ శనివారం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్, మాజీ సర్పంచ్ భవనం రామిరెడ్డి, సర్పంచ్ గద్దల రత్నకుమారి, వైస్ సర్పంచ్ రామస్వామిరెడ్డి, అద్దంకి సీతారామయ్య, కోలగంటి శివరామకృష్ణ, ఎర్రం సుబ్బారెడ్డి, దుగ్గిరాల బ్రహ్మారెడ్డి,రామిరెడ్డి, సీతారామయ్య, పవన్‌కుమార్, అడపా సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాలెం సర్పంచ్ భవనం సురేష్ రెడ్డి, గద్దల మహేష్, భవనం వెంకటరెడ్డి, గాంధీ రెడ్డి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ సునీత, జెడ్పీటీసీ తిరుమలాదేవి

కమనీయం వేణుగోపాలుని కల్యాణం

యద్దనపూడి: మండలంలోని పూనూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం శనివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్ర, ఈఓ నాగయ్య పాల్గొన్నారు.

వేటపాలెం: స్థానిక చెన్నకేశవ స్వామి నగరోత్సవం శనివారం నిర్వహించారు. కొత్త ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఎన్ఆర్ఐ కోడూరి కిరణ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.